క్లుప్తంగా

పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్

హుజూరాబాద్ రూరల్ : మండలంలోని రాజాపల్లి గ్రామానికి చెందిన మునిగాల అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా బాధిత కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కష్ణారెడ్డి, తదితరులున్నారు.

నియామకం

సైదాపూర్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా వెన్కెపల్లి గ్రామానికి చెందిన వస్తాదుల సదానందంను ఎన్నుకున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ గోవింద్ వెంకటేశ్ నేత తెలిపారు. తన ఎన్నికకు కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఐలయ్య యాదవ్‌కు సదానందం కృతజ్ఞతలు తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

హుజూరాబాద్ : పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ భరోసా సభకు సంబంధించిన పోస్టర్‌ను నియోజకవర్గ అధ్యక్షుడు బండారి సదానందం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ అకినపల్లి శిరీష, రాష్ట్ర కార్యదర్శి దొడ్డె సమ్మయ్య, జిల్లా ఇన్‌చార్జి మేకల రవీందర్, జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, నియోజకవర్గ ఇన్‌చార్జి మారెపల్లి మొగులయ్య, మండల కన్వీనర్ కరుణ, మండల అధ్యక్షుడు రామ్ శ్రీనివాస్, మండల కార్యదర్శి ములుగురి రమేశ్, కండె తిరుపతి, వెంకన్న, సామాజిక ఉద్యమ నాయకులు సతీశ్, చెల్పూర్ దేవేందర్, సిరిసపల్లి సెక్టార్ అధ్యక్షుడు అచ్యుత్, మహేందర్ తదితరులున్నారు.

దళితమోర్చా నాయకుల వినతి

శంకరపట్నం: దళితబంధు పేరిట డబ్బులు వసూళ్లు చేస్తున్న ఎమ్మెల్యేలు, అనుచరులపై చర్యలు తీసుకోవాలని జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌కు దళితమోర్చా నాయకులు వినతిపత్రం అందజేశారు. బీఆర్‌ఎస్ సమావేశంలో స్వయంగా సీఎం కేసీఆర్ దళితబంధు, డబుల్ బెడ్‌రూంల పేరిట ఎమ్మెల్యేలు, అనుచరుల చిట్టా ఉందని పేర్కొనడం అనుమానాలకు తావిస్తోందన్నారు. దళితబంధు పేరిట వసూళ్లకు పాల్పడిన బీఆర్‌ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ దళితమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు సాగర్, జైపాల్, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు..

గంగాధర : దళితబంధు పథకంలో రూ. 2లక్షల నుంచి మూడు లక్షల వరకు ఎమ్మెల్యేలు, వారి అనుచరులు మామూళ్లు వసూలు చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని మండల బీజేపీ నాయకులు శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. లంచాలు తీసుకున్న ఎమ్మెల్యేలను పదవి నుంచి తొలగించి కేసులు నమోదు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇక్కడ రేండ్ల శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

వీణవంక: కొనుగోలు కేంద్రాలను ఆర్భాటంగా ప్రారంభించినా తూకం వేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెన్నె రాజమల్లయ్య, కల్వల రాంచంద్రం, ఎండీ సాహెబ్ హుస్సేన్ అన్నారు. మండలంలోని చల్లూరు, నర్సింగాపూర్, వీణవంక గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ... అకాలవర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, చదువు జయపాల్ రెడ్డి, పెద్ది సంపత్ రెడ్డి, ఎండీ రజాక్, ఎండీ అన్వర్ ఉన్నారు.

పెరిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్



శ్రీనివాస్

తిమ్మాపూర్ : తెలంగాణ రాష్ట్ర పెరిక యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తిమ్మాపూర్ మండలం మక్తపల్లికి చెందిన గాండ్ల శ్రీనివాస్ వర్మను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు లక్కర్స్ ప్రభాకర్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పెరిక సంఘం అభివద్ధికి సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, రాష్ట్ర నాయకుడు బాల ప్రసాద్, మునీందర్, రమేశ్, జగదీశ్, మహేందర్, సంతోష్, కృతజ్ఞతలు తెలిపారు

ఆధ్యాత్మిక క్షేత్రం.. మానసాదేవి ఆలయం

- నేటినుంచి పంచమ వార్షికోత్సవం
- ఐదు రోజుల పాటు ఆలయంలో పూజా కార్యక్రమాలు
- ముస్తాబైన ఆలయం





ముస్తాబైన మానసాదేవి ఆలయం

గన్నేరువరం : మండలంలోని ఖాసీంపేటలో నెలకొన్న శ్రీ మానసాదేవి అమ్మవారి ఆలయం పంచమ వార్షికోత్సవానికి సిద్ధమైంది. ఈనెల 30 నుంచి మే 4వ వరకు నిర్వహించనున్నారు. గ్రామం నుంచి సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వడ్లూరు గ్రామానికి వెళ్లే రహదారిలో కరీంనగర్–సిద్దిపేట జిల్లాల సరిహద్దులోని బద్దం చిన్న నర్సింహా రెడ్డి వ్యవసాయ పొలంలో 2015 జూన్‌లో విగ్రహం వెలిసింది. అదే సమయంలో గ్రామస్తులు భూ యజమానితో కలిసి తాత్కాలికంగా ఆలయాన్ని ఏర్పాటు చేసి శ్రీ మానసాదేవి విగ్రహాలకు అర్చకుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అప్పటి నుంచి పూజలందుకోగా శ్రీ మానసాదేవి ఆలయాన్ని 2018లో పూర్తిచేసి అదే ఏడాది ఏప్రిల్ 26 నుంచి 29 వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. నాలుగేళ్లుగా భక్తుల పాలిట కొంగు బంగారమై ఆధ్యాత్మిక చింతన నిలయంగా నిలిచింది. 108 శివలింగ నాగ ప్రతిమల ధర్మగుండం, 12 ఫీట్ల భారీ ఆంజనేయ స్వామి ఏకశిల విగ్రహం, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల సరిహద్దులో ఉండటం ఈ ఆలయం ప్రత్యేకతలు.

ఆలయ విశిష్టత..

శ్రీ మానసాదేవి ఆరాధనతో సకల భోగాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. భారతదేశంలో అరుదైన ఆలయాల్లో మానసాదేవి ఆలయం, ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్‌లో ఈ దేవాలయం ఒకటి ఉన్నట్లు సమాచారం. తెలంగాణలో మాత్రం జిల్లాకు తలమానికంగా గ్రామంలో ఆధునిక హంగులతో అత్యంత వైభవంగా నిర్మితమైంది. ఈ ఆలయంలో ఐదు తలల సర్పాన్ని తలపై ధరించి అమ్మవారు కనిపిస్తారు. గణపతి, సీతారాముల ఆలయం, 12 అడుగుల ఏకశిల విగ్రహంతో శ్రీ ఆంజనేయ స్వామి, వీరభద్రస్వామి, 108 లింగాలతో కూడిన ధర్మగుండం, గుండం మధ్యలో తలపైన గంగాదేవితో శివుడి విగ్రహం, 48 అడుగులతో ఎత్తైన ఏకశిలతో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. శుభాలు కలగాలంటే శ్రీ మానసాదేవి ఆరాధన ఎంతో ఉపయోగకరమనే నమ్మకంతో నిత్యం భక్తుల అధికసంఖ్యలో దర్శించుకుంటున్నారు. దీంతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతోంది ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

రాజశ్యామల, చండీయాగాలు

5 రోజులపాటు జరిగే ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా 30, 1వ తేదీల్లో అమ్మవార్లకు కుంకుమార్చన, 2,3,4న శ్రీశ్రీశ్రీ రాజశ్యామల మహాహోమం, చండీ హోమం, సుదర్శన హోమం, రుద్ర హోమాలు నిర్వహించనున్నారు. ఇందుకు ప్రత్యేక యాగశాల ఏర్పాటు చేశారు. 51 హోమగుండాలను సిద్ధం చేశారు. దంపతులకు ప్రత్యేక రుసుంతో ఈ యాగంలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నారు. భక్తులకు రోజూ అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రీశ్రీశ్రీ రాజశ్యామల మహాహోమం నిర్వహిస్తుండటంతో ఈ ఏడాది భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకునే అవకాశం ఉండగా ఆలయ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

విగ్రహావిష్కరణ

ఈ వార్షికోత్సవంలో భాగంగా ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ టీటీడీ ఆలయ సభ్యుడు మురంశెట్టి రాములు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

ఐదురోజులు వార్షికోత్సవాలు



మానసాదేవి ఆలయ పంచమ వార్షికోత్సవాలు ఆదివారం నుంచి మే 4 వరకు జరుగుతాయి. ఇందులో భాగంగా శ్రీశ్రీశ్రీ రాజశ్యామల, చండీ యాగం కార్యక్రమం నిర్వహిస్తున్నాం. భక్తులకు రోజూ అన్నదానం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుంది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలి.

– నాగసాయి శర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



గంగాధర : దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న నాగి శేఖర్

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగి శేఖర్
- దెబ్బతిన్న పంటల పరిశీలన

గంగాధర: అకాలవర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగి శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గర్శకుర్తి, కొండన్నపల్లి, కురిక్యాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, దెబ్బతిన్న పంటలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పంటలు నష్టపోయినా ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ధాన్యం అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నెలల తరబడి పడిగాపులు కాస్తున్నారన్నారు. ఆయనవెంట నాయకులు చిప్ప చక్రపాణి, బొడ్డు మహేశ్, కొండవేణి మధు, మల్లారెడ్డి, సాగర్ రెడ్డి, అనిల్, తిరుపతి, నర్సయ్య, దాది తిరుపతి తదితరులున్నారు.

హుజూరాబాద్ రూరల్ : మండలంలోని జూపాక, కనుకులగిద్ద గ్రామాల్లో అకాలవర్షాలకు దెబ్బతిన్న పంటలను శనివారం పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలన్నారు. మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు, టౌన్ మహిళా అధ్యక్షురాలు ఏముల పుష్పలత, సీనియర్ నాయకులు ఎర్ర రవీందర్, అప్పల రఘుపతి, జూపాక గ్రామ అధ్యక్షుడు దాసరి సదయ్య, భాషబోయిన రాజయ్య, రైతులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



చిగురుమామిడిలో పంచాయతీ కార్యదర్శుల దీక్షలో పాల్గొన్న బొమ్మ శ్రీ రాంచక్రవర్తి

- బీజేపీ రాష్ట్ర నాయకుడు బొమ్మ శ్రీ రాం చక్రవరి

చిగురుమామిడి: కొన్నేళ్లుగా పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొమ్మ శ్రీ రాం చక్రవర్తి కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలన్నారు. బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు డి. లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బి.వంశీకృష్ణ, నాయకులు వంగర మల్లేశం, బి ప్రశాంత్, మట్ట శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, చిరంజీవి, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రామడుగు: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జేపీఎస్, ఓపీఎస్‌ల శాంతియుత నిరవధిక సమ్మె శిబిరాన్ని శనివారం సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.తిరుపతి, కె. రమేశ్, పి. శ్రీనివాస్ గౌడ్, పలువురు పాల్గొన్నారు. సమ్మెలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట..

జమ్మికుంట : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె నిర్వహించారు. మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు మనోహర్, ఉపాధ్యక్షుడు సందీప్ మాట్లాడారు. ఇక్కడ శ్రీనివాస్, మధు, సుమలత, ప్రత్యూష, పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయం ముందు..

శంకరపట్నం : ఉద్యోగ భద్రత కల్పించాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు నర్సయ్య, కేశవపట్నం కార్యదర్శి గురువయ్య సంఘీభావం తెలిపారు. ఇక్కడ జేపీఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రవి, సుమన్ పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో..

హుజూరాబాద్ రూరల్ : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండలంలోని ఆయా గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన తెలిపారు. సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి కల్పించాలని ఈ ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

మానకొండూర్ రూరల్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ జూనియర్, కాంట్రాక్ట్ కార్యదర్శులు మండల ప్రెసిడెంట్ ప్రేమ్ ఆధ్వర్యంలో శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ప్రేమ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే రెగ్యులరైజ్ చేస్తూ జీవో విడుదల చేయాలన్నారు. ఇక్కడ దీపక్, అమృత, స్వప్న, రాకేశ్, సంపత్, శ్యాం పాల్గొన్నారు.

కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

సైదాపూర్: మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయం వద్ద సమ్మెకు దిగారు. ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు దిగారు. కార్యాలయం ముందు నిరసన చేపట్టారు.

ఐక్యతతోనే గ్రామాల అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ కొత్త వినీత

- ఎంపీపీ కొత్త వినీత – శ్రీనివాస్ రెడ్డి
- పలు గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవం

చిగురుమామిడి: కులమతాలకుతీతంగా గ్రామంలోని ప్రతిఒక్కరూ ఐక్యంగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ కొత్త వినీత–శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గునుకులపల్లె గ్రామంలో పౌరహక్కుల దినత్సోవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. దళితులు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే అసమానతలు తొలగిపోతాయన్నారు. అనంతరం పలువురు గ్రామస్తులు తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముబీన్ అహ్మద్, ఎంపీడీవో నర్సయ్య, సర్పంచ్ గునుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ కూన పోచయ్య, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బాబు, ఆర్‌ఐ శైలజ, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, ఏఈవో గణేశ్, ఏఎన్‌ఎం కవిత, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారంలో..

శంకరపట్నం: మండలంలోని ధర్మారం ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. అంటరానితనాన్ని నిర్మూలించాలన్నారు. ఎంపీడీవో బషీరొద్దీన్, ఆర్‌ఐ లక్ష్మారెడ్డి, సర్పంచ్ చుక్కల రవి, కార్యదర్శి సమ్మ రాజేశ్వర్, హెడ్ కానిస్టేబుల్ రామచంద్రం, అంబేడ్కర్ సంఘం నాయకులు గరిగె ప్రభాకర్, కనుకం శంకర్, తదితరులున్నారు.

తిమ్మాపూర్ : మండలంలోని ఇందిరానగర్ సర్పంచ్ కాటిక వినోద అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఆర్‌ఐ అక్బర్ హాజరై డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీవో కిరణ్, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు పొరునంది జలపతి, వార్డు సభ్యులు దొంత శంకర్, శ్రీనివాస్, విజేందర్, గ్రామ అంబేడ్కర్ సంఘం సీనియర్ నాయకులు గంగిపల్లి సంపత్, కవ్వంపల్లి అంజి, రొడ్డ మహేశ్, దొంత కనకయ్య, దొంత తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కిష్టాపూర్‌లో

రామడుగు: మండలంలోని కిష్టాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆర్‌ఐ బాలకిషన్, సర్పంచ్ జంగిలి శ్రీలత రాజమౌళి, అధికారులు తదితరులు పాల్గొన్నార

మార్కెట్ యార్డు తనిఖీ

చొప్పదండి: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి పద్మావతి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. మార్కెట్ యార్డు ఆవరణలో కొనుగోళ్లను పరిశీలించారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. టర్పాలిన్లపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రొటేషన్ పద్ధతిలో ఇప్పటి వరకు 125 మంది రైతులకు టర్పాలిన్లు సమకూర్చినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు 3 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు చేసినట్లు తెలిపారు. వారివెంట మార్కెట్ యార్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

చొప్పదండి: పట్టణంలోని హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో ప్రధాన రహదారిపై వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు. మృతుడి వయస్సు 70 సంవత్సరాలు ఉంటుందని, నలుపు రంగు, ఎత్తు 5.5 అడుగులని, బోధకాలుతో ఉన్నట్లు తెలిపారు. కరీంనగర్ ప్రభుత్వాసుపత్రి సమీపంలో భిక్షాటన చేసేవాడని తెలిపారు. మున్సిపల్ అధికారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 23 మందికి మంజూరైన రూ.5.16లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను శనివారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ ఆపద సమయంలో బాధితులకు అండగా ఉండేందుకు సీఎం సహాయనిధి అందిస్తున్నట్లు తెలిపారు.

బియ్యం అందజేత

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట శ్రీ మానసాదేవి ఆలయ పంచమ వార్షికోత్సవాలు నేటి నుంచి జరుగనున్నాయి. భక్తుల అన్నదాన కార్యక్రమానికి చేపట్టనున్నారు. గ్రామానికి చెందిన, యూఎస్‌లో ఉద్యోగం చేస్తున్న బద్దం మహేందర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమానికి 25 కిలోల ఉన్న 11 బస్తాలను విరాళంగా ఇచ్చారు. వాటిని అతని సోదరుడు కరుణాకర్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. వడ్లూరు గ్రామానికి చెందిన భక్తుడు 50 కిలోలు అందజేశారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ ప్రసాద్ రావు

తిమ్మాపూర్: ఐఐటీ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అల్గునూర్ లోని పారమిత ఐరిస్ విద్యార్థులు సత్తా చాటారని చైర్మన్ ప్రసాదరావు తెలిపారు. మొదటి విద్యా సంవత్సరంలోనే 47 శాతం మంది విద్యార్థులు ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించి రికార్డు సష్టించారని పేర్కొన్నారు. పారమిత ఐరిస్ పాఠశాల నుంచి మొత్తం 38 మంది విద్యార్థులు మొదటిసారి పరీక్ష రాయగా అందులో ఎం.తేజేశ్వర్ 99.41 పర్సెంటైజ్ సాధించి అగ్ర శ్రేణి సాధించగా కె.హర్షవర్ధన్ రెడ్డి 98.48 శాతం సాధించి ద్వితీయ స్థానం, వేముల అభినయ 96.90 శాతం సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. మొత్తం 38 మందిలో 18 మంది విద్యార్థులు ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు. 10 మంది విద్యార్థులు 90 కిపైగా పర్సంటైల్ సాధించారని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని అభినందించారు. పాఠశాలల డైరెక్టర్ రశ్మిత, అనుకర్‌రావు, ప్రసూన, వీయూఎం. ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, సమన్వయకర్త నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనే బాధ్యత కేంద్రానికి లేదా?

హుజూరాబాద్ : రైతుల ధాన్యం కొనే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనడం లేదని, రైతులను పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే ఈటల మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రామాల్లో కొనుగోలు జరుగుతున్నప్పటికీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులను ఆగం చేస్తున్నారని, దమ్ముంటే ఆయన కేంద్ర ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనాలని చెప్పాలన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థికసాయం



ఆగయ్య మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

చిగురుమామిడి: మండలంలోని లంబాడిపల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన మంద ఆగయ్య శనివారం అనారోగ్యంతో మృతిచెందగా పార్టీ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ దహన సంస్కారాల నిమిత్తం రూ.10 వేలు ఆర్థికసాయంగా అందించారు. మృతుడి కుటుంబానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందన్నారు. బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, లంబాడిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య, నాయకులు నాగెల్లి రాజిరెడ్డి, శ్రీనివాస్, రమేశ్, బొట్ట రమేశ్, ఆంజనేయులు, లక్ష్మణ్, రాజు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమయ పాలన పాటించకుంటే చర్యలు



ఉద్యోగులతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాస్

జమ్మికుంట: అధికారులు, కాంట్రాక్టు ఉద్యోగులు, సిబ్బంది సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం కార్యాలయంలోని అధికారులు, కాంట్రాక్ట్ ఉద్యోగుల విధులు, హాజరుపై ఆరాతీశారు. కార్యాలయంలో సమయ పాలన పాటించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలసత్వం ప్రదర్శిస్తున్న ఉద్యోగుల నుంచి వివరణ తీసుకున్నారు. విధులకు ఆలస్యంగా వస్తే చర్యలు తప్పవన్నారు.